ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నాగారం, డిసెంబర్ 29 : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నాగారం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచుతూ రెండు గ్యారెంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి వంటి పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచి నీటి సమస్య ఉన్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ పీడీ కిరణ్‌కుమార్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, పీఆర్ డీఈ కొండయ్య, ఎంపీడీఓ గాలి శోభారాణి, డీటీ షాహినా బేగం, సర్పంచ్ స్వప్న పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండలంలోని ఇమాంపేట, రామారం గ్రామాల్లో ఇరిగేషన్ ఈఈ భద్రూనాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్ రావు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచులు పాముల ఉపేందర్, బొల్లం సుమతి, ఎంపీటీసీ మామిడి కిరణ్, రూరల్ ఎస్ఐ సాయిరాం, అధికారులు భరత్, గోపి, కిరణ్మయి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని కుంచమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యాయాదవ్ దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. అలాగే లోయపల్లి ప్రజా పాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డీఏఓ, మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచులు ఉగ్రం ఉపేంద్రాలింగరాజు, శాంతమ్మ, ఎంపీఓ సందీప్‌కుమార్, ఏఈ అశోక్, సీహెచ్‌ఓ చరణ్, డీటీ మహేశ్, కార్యదర్శి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : మండలంలోని జయరాంగుడి తండా, పిల్లలజెగ్గుతండాలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. సమయం తక్కువగా ఉన్నదని ఎవరూ ఆందోళన చెందొద్దని, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ లక్ష్మి పాల్గొన్నారు.

నూతనకల్ : మండలంలోని మాచనపల్లి, అల్గునూరు, టీక్యాతండా, తాళ్లసింగారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ ఇందిర దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు కుందెన అమ్మక్క, పట్టేటి వినోదారాజు, నర్సింహనాయక్, చూడి లింగారెడ్డి, ఏపీఎం కరుణాకర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని రామాజీ తండా, ఏపూరుతండా, మంగలితండా, పీపా నాయక్‌తండాలో తాసీల్దార్ సీహెచ్ కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ గ్రామ సభలు నిర్వహించి అర్హుల నుంచి దరకాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు నాగేంద్రశర్మ, వెంకట్‌రెడ్డి, డీటీ పుష్ప, ఏఓ దివ్య, ఏఈ గౌతమ్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని రాఘవపురం గ్రామ పంచాయతీలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆయా సెంటర్లలో ప్రజలు దరఖాస్తులు అందజేసి రసీదులు తీసుకున్నారు.

తుంగతుర్తి : మండలంలోని సూర్యతండా, రావులపల్లి ఎక్స్‌రోడ్, మంచితండా గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు.

ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి జగ్గూనాయక్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, సర్పంచ్ లకావత్ యాకూనాయక్, దశరథ, ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.


మునగాల : నేలమర్రి గ్రామంలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రియాంక


నాగారంలో మాట్లాడుతున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

హుజూర్‌నగర్ నియోజక వర్గంలో..

నేరేడుచర్ల : ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీపీఓ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ సూచించారు. మండలంలోని పెంచికల్‌దిన్న, దిర్శించర్ల గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. రేషన్ కార్డు ఉంటనే దరఖాస్తు చేయాలనే నిబంధన లేదని, ఆధార్ కార్డు జిరాక్స్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, విద్యుత్ శాఖ డీఈ వెంకట కృష్ణయ్య, ఏడీఏ సక్రూనాయక్, తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, సర్పంచులు మాధవీసైదులు, సుంకరి వాణిశ్రీరాం మూర్తి, ఎంపీటీసీ లింగయ్య పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని హన్మయ్య గూడెం గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని హుజుర్‌నగర్ ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి అలాగే అలింగాపురం గ్రామంలో డీపీఓ యాదయ్య పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గోపాల్, జడ్పీటీసీ మాలోతు బుజ్జి, తాసీల్ధార్, శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఆర్ఐ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, సూపరింటెండెంట్ మల్లయ్య, సర్పంచులు కందూరు సరితాఇంద్రారెడ్డి, కొత్త భిక్షమమ్మ, నాయకుడు భుక్యా రవినాయక్ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని నల్లబండ గూడెం, యతిరాజపురంతండాలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్ రావు, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, స్పెషల్ ఆఫీసర్లు శ్రీధర్, వెంకయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెం, కిందితండా, రఘునాథపాలెం, యాతవాకిళ్ల గ్రామాల్లో దరకాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ సంధ్యారాణి, ఇరిగేషన్ శాఖ డీఈ స్వామి, తాసీల్దార్ మంగారాథోడ్, ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, సయ్యద్ బీబీకుతుబ్, శ్రీను, నాగూనాయక్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కొత్తగూడెం, లచ్చాతండా, పొనుగోడు, పరెడ్డిగూడెం గ్రామాల్లో తాసీల్దార్ బి.కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ గ్రామ సభలను ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కోదాడ నియోజక వర్గంలో..

మునగాల : మండలంలోని ఆకుపాముల గ్రామంలో దరఖాస్తుల ప్రక్రియను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, నేలమర్రి గ్రామంలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సీ నాగేశ్వర్ రావు, ఏసీఓ వెంకటేశ్వర్‌రావు, తాసీల్దార్ ఆంజనేయులు, ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండలంలోని తొగరాయిలో ఎంపీడీఓ విజయశ్రీ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏడీఏ వాసు, జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మోతె : మండలంలోని బీక్యాతండా, రాఘవాపురం ఎక్స్‌రోడ్డు, నరసింహాపురం, రావికుంటతండాలో నిర్వహించిన గ్రామ సభల్లో అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య, తాసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని చాకిరాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సతీశ్‌కుమార్, తాసీల్దార్ హేమమాలిని, ఎంపీఓ లింగారెడ్డి, సర్పంచ్ వీరస్వామి, ఏఈ సైదా పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని సీత్లాతండా, పోలేనిగూడెం, నారాయణపురం గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, డీటీ కరుణశ్రీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

పాలకవీడు : అలింగాపురం గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న డీపీఓ యాదయ్య

అర్వపల్లి : కుంచమర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీ నర్సయ్యాయాదవ్

నిర్ణీత గడువులోగా అభ్యర్థులు ఖర్చు చూపించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, డిసెంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలను నిర్ధేశించిన సమయానికి వ్యయ పరిశీలన చేయించుకుని బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ ఖర్చులపై ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట, తుంగతుర్తి వ్యయ పరిశీలకుడు విజయ్ నెట్, కోదాడ, హుజూర్‌నగర్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు ప్రమోద్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా నియోజక వర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు షాడో రిజిస్టర్ ప్రకారం వారికి కేటాయించిన తేదీల్లో ఖర్చుల బిల్లులను సమర్పించాలన్నారు. సూర్యాపేట నియోజక వర్గానికి చెందిన అభ్యర్థులకు జనవరి 1, 2 తేదీల్లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ గోదాములో బిల్లుల పరిశీలన ఉంటుందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థులకు డిసెంబర్ 30, 31 తేదీల్లో తుంగతుర్తి తాసీల్దార్ కార్యాలయంలో, కోదాడ , హుజూర్‌నగర్ నియోజక వర్గ అభ్యర్థులకు డిసెంబర్ 30, జనవరి 2న తేదీల్లో ఉదయం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో, మధ్యాహ్నం హుజూర్‌నగర్ తాసీల్దార్ కార్యాలయంలో బిల్లుల పరిశీలనకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జనవరి 2 నాటికి బిల్లులు సమర్పించకుంటే చర్యల కోసం ఈసీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓలు సూర్యనారాయణ, జగదీశ్‌రెడ్డి, పోటీ చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు పేదలందరికీ అందేలా చూడాలని ఆ మేరకు ప్రజా పాలన సభల్లో అర్హులచే దరఖాస్తులు చేయించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కోట రమేశ్, కట్ల నరసింహ, నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, సైదులు, వెంకటేశ్వర్‌రావు, కోట గోపి పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు

- ఏఎస్పీ ఎం.నాగేశ్వర్‌రావు

కోదాడ రూరల్, డిసెంబర్ 29 : గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో గతంలో గంజాయి సేవించిన వారికి, రవాణా చేసిన వారికి, అమ్మకం చేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర సరిహద్దులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాశ్ పాల్గొన్నారు.

పెట్టుబడి అందక రైతులు అప్పులపాలు

- తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరావు

కోదాడ రూరల్, డిసెంబర్ 29 : రైతుబంధు అందక రైతులు అప్పుల పాలవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుబంధు నగదు జమ చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ సాయం అందక యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ దృవీకరణ ఉంది. కావలసినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

PLOT FOR SALE
★ 800 Sq.Yds (120x60) East Facing 30 Feet Road, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు అమ్మకమునకు కలదు. ఫోన్ : 6303025110, 9888808442
NT-000

లింకు డాక్యుమెంట్ పోయినది
★ మామిడి వెంకటనారాయణ తండ్రి వెంకయ్య నయానగర్, కోదాడ. డాక్యుమెంట్ నం. 4454/2021 SRO KODAD ద్వారా కొనుగోలు చేసాము. ఇట్టి దస్తావేజు ఒరిజనల్ లింక డాక్యుమెంట్ నం. 1679/2008 కోదాడ లో ఒక జిరాక్స్ సెంటర్‌లో పోయినది. దొరికిన వారు సంప్ర: 7396854540
NT-310737

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పాలకవీడు, డిసెంబర్ 29 : మండలంలోని మూసీఒడ్డు సింగారం గ్రామ పంచాయతీ పరిధి రోళ్లవారిగూడెంలో రూ.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భుక్యా గోపాల్, జడ్పీటీసీ మాలోతు బుజ్జి, సర్పంచ్ బోయబోయిన వెంకటరమణభిక్షం శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల కోటయ్య, నాయకులు దొంగల వెంకటయ్య, భిక్షం, భూపాల్‌రెడ్డి, ఇమాం సాహెబ్, షేక్ లాలు, పోరెడ్డి సైదిరెడ్డి, నాగయ్య, శ్రీను, నర్సిరెడ్డి, మోతీలాల్ పాల్గొన్నారు.

రోళ్లవారిగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ గోపాల్

సామూహిక వేడుకలతో సమస్యలు దూరం

- విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న కోదాడ యూనిట్ విశ్రాంత ఉద్యోగులు

కోదాడటౌన్, డిసెంబర్ 29 : సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక వేడుకలు ఎంతగానో ఉపయోగపడుతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డిసెంబర్ నెలలో పుట్టిన రోజు జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాదరావు, భ్రమరాంబ, వెంకటేశ్వర్‌రావు, పందిరి రఘువరప్రసాద్, అమృతారెడ్డి, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నాగారం, డిసెంబర్ 29 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని వర్ధమానుకోట శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ మండలం జంపల్లి గ్రామం చందునాయక్‌తండాకు చెందిన దేవసోత్ శ్రీకాంత్ అనే వ్యక్తి అదే తండాకు చెందిన రేసన్ బియ్యం వ్యాపారి దేవసోత్ రెడ్యా ఆదేశానుసారం బొలెరో ట్రాలీతో వర్ధమానుకోట గ్రామం వచ్చాడు. గ్రామంలో కిరాయి ఇంటిలో నిల్వ చేసిన సుమారు 33 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనంలో లోడ్ చేసుకుని తిరుగు పయనమయ్యాడు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ సైదులు తన సిబ్బందితో రైడ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

2న మట్టపల్లి ఆలయ దుకాణాలకు వేలం

మఠంపల్లి, డిసెంబర్ 29 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2వ తేదీ ఉదయం 10 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. తలనీలాల సేకరణ, కొబ్బరికాయలు, పూల అమ్మకం హక్కుకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి ధర చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నేరేడుచర్ల, డిసెంబర్ 29 : ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన లయన్స్ క్లబ్ సభ్యులు కట్టా మాధవి, బండావత్ సైదులును శుక్రవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు జిలకర రామస్వామి, సీతారామ్‌రెడ్డి, కొప్పు రంగారెడ్డి, శ్రీనివాస్‌రావు, విశ్వనాథ్, రవీందర్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

'చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం'

మోతె, డిసెంబర్ 29 : చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. శుక్రవారం మండలంలోని రావిపహాడ్ రైతు వేదికలో చిరు ధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. రాగి, సామెలు, అరికెలు, జొన్నలు, కొర్రలు తదితర చిరు ధాన్యపు పంటలను రైతులు తమకు ఉన్న భూమిలో కొద్దిపాటి భాగంలో పండించుకుని ఆహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చామలేటి కోటేశ్, ఏఈఓ కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

'సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నేరేడుచర్ల, డిసెంబర్ 29 : సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం మిషన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ మాదంశెట్టి చైతన్య అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో సోషల్ మీడియా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పోక్సో యాక్ట్, కెరీర్ గైడెన్స్‌ను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ పాల్గొన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

నూతనకల్, డిసెంబర్ 29 : శీతాకాలంలో ప్రజలు రోగాల భారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, రవీందర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సువర్ణ ప్రాసన మందు పంపిణీ

చిలుకూరు, డిసెంబర్ 29 : చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో గోవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం సువర్ణ ప్రాసన మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాంజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ మందును తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యార్థి మృతి

మఠంపల్లి, డిసెంబర్ 29 : గుర్తు తెలియని వాహనం ఢీకొని 10వ తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. మండలంలోని భీమ్లాతండాకు చెందిన పానుగోతు కోటేశ్ (15) నాగార్జున పరిశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం బైక్‌పై భీమ్లాతండా నుంచి తన అక్క ఊరైన సుల్తాన్‌పురంతండాకు వస్తుండగా గుర్రంబోడు స్టేజీ సమీపంలోని అమరేశ్వరీ సిమెంట్స్ పరిశ్రమ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్ తండ్రి మంగ్యానాయక్, తల్లి చిలకమ్మకు ముగ్గురు ఆడపిల్లల తర్వాత నాల్గొవ సంతానంగా కోటేశ్ జన్మించాడు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నేరేడుచర్ల, డిసెంబర్ 29 : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగింది. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాజనబోయిన సైదులు (39) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ పొలం వద్ద కరిగట్టు చేస్తుండగా ప్రమాదవశాత్తు స్టార్టర్ వైర్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. సైదులు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాల్వలో శిశువు మృతదేహం లభ్యం

తిరుమలగిరి, డిసెంబర్ 29 : గుర్తు తెలియని ఆడ శిశువు మృతదేహం తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం లభించింది. తిరుమలగిరి సాకలి మోరీ సమీపంలోని చెరువు కాల్వలో స్థానికులు చనిపోయిన శిశువును గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు మున్సిపాలిటీ సిబ్బందికి తెలియజేశారు. శానిటరి ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లోన్‌మా